# రాయలసీమ విశ్వవిద్యాలయము, కర్నూలు.

## డైరెక్టరేట్ ఆఫ్ డిస్టెంట్స్ ఎడ్యుకేషన్

### బి.ఎ., బి.కామ్., బి.బి.యం., కోర్సుల ప్రవేశ పరీక్ష అర్హత మరియు నమూనా పరీక్ష పత్రము

1. 18 సంవత్సరములు వయస్సు నిండి ఎటువంటి విద్యార్హతలు లేని వారి కోసం అర్హత పరీక్ష నిర్వహించబడుతుంది. ఇందులో ఉత్తీర్ణులైనవారికి బి.ఎ., బి.కామ్., బి.బి.యం. కోర్సులలో ప్రవేశానుమతి లభిస్తుంది. అంతేకాకుండ ఇంటర్‌మీడియట్ కోర్సు పాసైనవారికి కూడ ప్రవేశ పరీక్షలతో నిమిత్తము లేకుండా నేరుగ ప్రవేశము లభిస్తుంది.

2. 18 సంవత్సరముల వయస్సు నిండి ప్రవేశ పరీక్షలు వ్రాయదలచినవారు, ఈ క్రింది విధముగా పుట్టినతేది ధృవీకరణ పత్రమును ప్రవేశ పరీక్ష ధరఖాస్తుతో పాటు సమర్పించాలి.

   ఎ) ప్రభుత్వముచే గుర్తింపు పొందిన పాఠశాల ప్రధానోపాధ్యాయుని ద్వారా పుట్టిన ధృవీకరణ పత్రము పొందవచ్చును.

   బి) జనన, మరణ విభాగ రిజిస్ట్రర్ వారి వద్దగాని / యం.ఆర్.ఓ. వద్దగాని / ఎగ్జిక్యూటివ్ మ్యాజిస్ట్రేట్ వద్ద గాని పొందవచ్చును.

   సి) ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ ఆఫీసర్ ద్వారా వయస్సు ధృవీకరణ పత్రము పొందవచ్చును.

   డి) రూ. 10/- నాన్‌జుడిషియల్ స్టాంపు పేపరు మీద నోటరి సర్టిఫికేట్‌ను పొందవచ్చును.

3. అర్హత పరీక్ష వ్రాయగోరేవారు తత్సంబంధ ఫారాలను ఏ అధ్యయన కేంద్రములోనైన రూ. 100/- చెల్లించి పొంది, ధరఖాస్తును నింపి, జనన ధృవీకరణ పత్రమును జతపరిచి, సమీప అధ్యయన కేంద్రములో సమర్పించి వెంటనే హాల్‌టికెట్ పొందవచ్చును. విద్యార్థుల సంఖ్యను బట్టి ఆయా అధ్యయన కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడతాయి. ఏదైనా మార్పు ఉన్నచో అదే అధ్యయన కేంద్రములో పరీక్ష కేంద్రము వివరములు తెలుసుకొనవచ్చును. అభ్యర్థులు హాల్‌టికెట్ పోగొట్టుకొన్నట్లైతే, అధ్యయన కేంద్రములో కాని, ప్రవేశ పరీక్ష కేంద్రములో కాని రూ. 20/- చెల్లించి డూప్లికేట్ హాల్‌టికెట్ పొందవచ్చును.

4. పరీక్ష పత్రము నమూనా వివరములు :

   అర్హత పరీక్ష వ్యవధి 90 నిమిషములు (మొత్తం 50 ప్రశ్నలు ఉంటాయి, ప్రతి ప్రశ్నకు 2 మార్కులు, మొత్తం 100 మార్కులు).
   పరీక్ష పత్రములో రెండు భాగాలు ఉంటాయి. ఒక్కొ భాగములో 25 ప్రశ్నలు ఉంటాయి.
   మొదటి భాగములో ఆంగ్లములో 10 ప్రశ్నలు, జనరల్ నాలెడ్జిలో 15 ప్రశ్నలు ఉంటాయి.

   **ఉదా : 1. Gandhiji was <u>assasinated</u> by name Godse**
   అండర్‌లైన్ చేసిన పదానికి సరైన అర్థమును గుర్తించండి.

   **A) Respect    B) Kill    C) Belief    D) Faith**    [ B ]

   2. ఉదయిస్తున్న సూర్యుడు అని ఏ దేశాన్ని అంటారు
   ఎ) హవాయి    బి) జపాన్    సి) నేపాల్    డి) బర్మా    [ B ]

   రెండవ భాగములో తెలుగు భాషకు సంబంధించి 25 ప్రశ్నలు ఉంటాయి.

   **ఉదా : 1. We can solve our problem**
   ఎ) ఇది మనము పరిష్కరించుట కాదు    బి) మనము మన సమస్యను పరిష్కరించవచ్చు
   సి) మనము ఈ సమస్యను పరిష్కరించలేము    డి) మనము పరష్కర్తలము కాదు    [ B ]

   2. ఈ క్రింది పదానికి సమాన పదాన్ని ఎన్నుకొండి
   ' హస్తము '
   ఎ) పాదము    బి) ముక్కు    సి) చెవి    డి) చేయి    [ D ]

5. అర్హత పరీక్షలో పాసైన / ఇంటర్‌మీడియట్ పాసైన వారికి బి.ఎ., బి.కామ్., బి.బి.యం. కోర్సులలో ప్రవేశము కల్పించబడుతుంది. వీరికి విద్యాబోధనము కేవలం తెలుగులో మాత్రమే ఉంటుంది. కోర్సు మెటీరియల్ కూడా తెలుగులోనే అందజేయబడుతుంది. ఒకవేళ గతంలో ఇంగ్లీషు మీడియంలో చదివి ఉండి, డిగ్రీ పరీక్షలు ఇంగ్లీషులో వ్రాయదలచినవారు, అడ్మిషన్ ఫారంతో పాటు ఇదే విషయాన్ని ఒకలేఖ ద్వారా తెలియపరచవలయును. ఇంగ్లీషు మీడియం కోర్సు మెటీరియల్ అందించడం జరగదు.